## రైతులు యూరియా బదులుగా నానో యూరియా వాడాలని తెలిపిన వ్యవసాయ అధికారి హరిప్రసాద్

**చేగుంట ఆగస్టు 21 నవభూమి:** చేగుంట మండల రైతులకు, రైతు సంఘాలకు, ప్రజాప్రతినిధులకు తెలియజేయునది ఏమనగా రాష్ట్రానికి కేంద్రం నుండి కేటాయించబడిన యూరియా ప్రతి సంవత్సరం లాగానే,ఈ సంవత్సరం కూడా కేటాయించడం జరిగింది. కానీ కొద్దిమంది దళారులు, వ్యక్తులు కావాలని యూరియా అందుబాటులో లేదని తప్పుడు ప్రచారం చేస్తూ, కృత్రిమ కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. తత్ఫలితంగా వచ్చేనెల కావలసిన యూరియా కూడా ఇప్పుడే కొని పెట్టుకుందాం అనే ఆలోచనతో కృత్రిమ కొరత ఏర్పడుతుంది. కావున సెప్టెంబర్ నెలలో కావలసిన యూరియా కేంద్రం నుంచి కచ్చితంగా, ఆ నెలలో సరఫరా చేయడం జరుగుతుంది.కావున అనవసరంగా దొరకదేమో అనే భయంతో రైతులు ఇప్పుడే కొని పెట్టుకోవడం వలన, యూరియాకు కృత్రిమ కొరత ఏర్పడుతుంది. కావున రైతులు వచ్చే నెల అనగా సెప్టెంబర్ నెల అవసరం కోసం, వచ్చే నెల లోనే కచ్చితంగా యూరియా సరఫరా ఉంటుంది, కావున రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని చేగుంట మండల తాసిల్దార్ మరియు చేగుంట మండల వ్యవసాయ అధికారి గారు పత్రికముకంగా తెలియజేసినారు. అలాగే ఎవరైనా కావాలని యూరియాని కృత్రిమ కొరత సృష్టించినట్లయితే ,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలాగే రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడుకోవచ్చని రైతులకి తెలియజేయడం జరిగింది . మోతాదుకు మించి యూరియా వాడిన దాని ఫలితాలు ఉండవని, తెగుళ్ళు వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి హరిప్రసాద్ గారు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఆర్ ఐ జై భారత్ రెడ్డి మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల రాస్తారోకో



**చేగుంట ఆగస్టు21 నవభూమి:** యూరియా వ నకాలంలో అందించాలని కోరుతూ మండల పరిదిలోని మక్కరాజిపేట లో చేగుంట గజ్వేల్ రహదారిపై రైతులు రస్తారోకో నిర్వహించారు. బుదవారం రోజున యూరియా కోసం రైతులు రోడ్డెక్కి అందోళన చేపట్టి రస్తా రోకో నిర్వహించారు. సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి అందరికి యూరియా వచ్చేవిదంగా అదికారులతో మాట్లాడి ఇప్పస్తానని తెలవడంతో రైతులు అందోళన విరమించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 20:** పురపాలక కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్టం కరుణాకర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. టెక్నాలజీ రంగంలో భారత అభివృద్ధిలో రాజీవ్ గాంధీ గాంధీ చేసిన కృషి మరువలేనిదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగూరు పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్, మండల నాయకుల కుక్క కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జింకల జై సూర్య యువజన నాయకులు మహేష్, పెంటనవీన్, చేరాల మహేష్, ప్రసాద్ ,వంశీ , గడ్డం నవీన్ తదితరులు ఉన్నారు.

## దుర్గా కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 20:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో బుధవారం దుర్గా కమిటీ సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా గుత్తికొండ మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కర్నాటి గణేష్, ఉపాధ్యక్షుడిగా పుట్ట బత్తిని బాల నరసింహ, ప్రధాన కార్యదర్శిగా అంబటి సాయినాథ్, కోశాధికారిగా పొట్ట బత్తిని సురేష్, సహాయ కార్యదర్శిగా ఏర్వ విగ్నేష్, సభ్యులుగా బిల్లా రాము, కేమ విష్ణుమూర్తి,కేమ నరసింహ,కుడికాల రాజ్ కుమార్, దోరణాల భవన ఋషి, భోగ సిద్ధార్థ, రవ్వ నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో వీరితోపాటు గ మాజీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, సభ్యులు కొండ శ్రీనివాస్,సూరపల్లి రాము, పాల్గొన్నారు

## విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 20:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ విద్యార్థులందరికీ ఏనుగు భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో టై, బెల్ట్ ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ వంతుగా సహాయమందించాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సర విద్యార్థులకు టై బెల్టను పంపిణీ చేస్తున్నానని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రధానోపాధ్యాయుడు పంతులు మధుబాబు, మాజీ వార్డ్ మెంబర్ బండారు ప్రకాష్ రెడ్డి, నాయకులు కొండమడుగు మైసయ్య, రామ్ రెడ్డి ,కుక్కని మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**కాటారం,ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన సబ్బాని దివ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ,సహాయం కొరకు మంత్రి శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు రెండు లక్షల యాభై వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించారు.అట్టి 2,50,000/- ఎల్ఓసినీ బుధవారం రోజున మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బాధితురాలు కు అందజేశాడు.ఈ సందర్భంగా రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు కు దివ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# నల్లగొండ జిల్లాలో యూరియా కొరత లేదు

- జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా
- యూరియా సక్రమ పంపిణీకి చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 22:-** జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా సరఫరాపై మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్షించారు.గత రాత్రి జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, యూరియాను ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం ఉన్నంత మేర కేటాయించడం జరిగిందని తెలిపారు. యూరియా సక్రమ పంపిణీకి రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై ఎక్కువ గా ఉందని తెలిపారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరమున్న రైతులకే పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు. పెద్ద రైతులు అనవసరంగా యూరియాను నిలువ ఉంచుకోవద్దని, అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని చెప్పారు. కాగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మొత్తం 19,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు సుమారు 14,000 మెట్రిక్ టన్నులు యూరియాను సరఫరా చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వచ్చిన తర్వాత సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు, మండలం వ్యవసాయ అధికారులు అవసరం ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. యూరియా సక్రమ సరఫరా జరిగేలా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు . తహసిల్దారులు సైతం ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీచేయాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని, ఎరువులు రిటెల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా, అవసరమన్న యూరియా, తదితర వివరాలను తెలిపారు. తీసుకోవాలని కోరారు.జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా, అవసరమన్న యూరియా, తదితర వివరాలను తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ ఇంచార్జి ఎడిఎ డి. సైదానాయక్, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపీడీఓలు ఎం.శేషగిరిశర్మ, డి.జితేందర్ రెడ్డి, ఎంఎఓలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సిరెడ్డి ఆధ్వర్యంలో

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 20:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించగా,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డిలు బుధవారం ముఖ్య అతిథిలుగా పాల్గొని,రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునికతకు నాంది పలికిన దూరదృష్టి కలిగిన నాయకుడని, దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడానికి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం,పంచాయతీ రాజ్ వ్యవస్థ,యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని అన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ దేశంలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత శక్తీకరణకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమై ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన చూపిన దారిలో నడుస్తూ ప్రజల సేవలో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడియా మంజులా భాస్కర్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,పట్టణా కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మగాని నాగన్న,కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,ఏఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకంతరావు, ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి గణేష్ గౌడ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు జలగం కుమార్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్,రాష్ట్ర సేవాదల్ నాయకులు గుగ్గిళ్ల ఆది నారాయణ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్,మండల సీనియర్ నాయకులు అంజి రావు,ఎడవెల్లి సోంమల్లయ్య,రిటైర్డ్ డాక్టర్ గద్దల యాకసోమయ్య, పెనుగొండ రమేష్,నారగొని ఎల్లయ్య,కామారపు సునీల్,ఏలూరి యాకన్న,వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోలుగూరి యాకన్న, ఎండి అబ్బాసలి,సలేంద్ర శ్రీనివాస్,గోళ్ళూరి సురేష్,గడ్డం వరుణ్ బాబు, తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆయన స్ఫూర్తిని స్మరించుకున్నారు.

## దేశానికి రాజీవ్ గాంధీ కుటుంబం చేసిన సేవలు మరువలేనివి



**పెన్‌పహాడ్, ప్రతినిధి ఆగష్టు 20(నవ భూమి):** మండల పరిధిలోని దూపాడు గ్రామంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందని, ఆయన విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు చేసి ఐటి సాంకేతికత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ డెరెక్టర్ ఆర్తి కేశయ అన్నారు. లితూముల సురేష్ రావు సూచనల మేరకు రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ విద్యను దేశాభివృద్ధికి మూల స్తంభంగా భావించి నవోదయ విద్యాలయాలు, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటి సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు. అదేవిధంగా దేశానికి (ఐటి) సాంకేతిక పరిజ్ఞానం పరిచయం చేసి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశా రని, ఐటీ ద్వారా యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి యువతను దేశాన్ని పరిచయం చేసిన రాజీవ్ గాంధీకి దక్కిందని అన్నారు. మంత్రివర్గంలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆసియా, ఆఫ్రికా దేశాలతో సంబంధాలను మెరుగుపరిచారని గుర్తు చేశారు. శాంతి ఐక్యమత్య కోసం రాష్ట్రాలను సమన్వయం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు . అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం అటవీ సంరక్షణ చట్టాలను బలోపేతం చేసినందుకు ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి సైదులు దొంగరి వెంకన్న బిట్టు కోటయ్య గోపగాని లక్ష్మీనారాయణ గోపగాని లచ్చయ్య బిట్టు భాస్కర్ మల్లెపల్లి వీరభద్రం చింతమల నవీన్ మాతంగి ప్రవీణ్ మేకల మధు పెద్దపోలు సునీల్ పల్లేటి సతీష్ గాంధీ గుండు బ్రహ్మయ్య నన్నెపంగా కిరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్లగా పద్మశాలి లకు టికెట్ ఇచ్చి నీ విలువ కాపాడుకో కేటీఆర్

**సిరిసిల్ల ఆగస్టు 20 నవభూమి బ్యూరో:** గోనె ఎల్లప్ప చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశంలో గోనె ఎల్లప్ప మాట్లాడుతూ ప్రతి సారి సిరిసిల్ల సమావేశంలో పద్మశాలి లను అవమానిస్తూ మాట్లాడటం నీకు పరి పాటిగా మారిందన్నారు,సిరిసిల్ల పద్మశాలి లు రాజకీయ లు మానుకొని కుల వృత్తి చేసుకో అనడం ఎంత వరకు సమాజసం మరి నువ్వు నీ %తీం% ఎన్నికలప్పుడు మునుగోడు తీసుకెళ్లలేదా పద్మశాలి లు కేవలం కల్లు చెట్లక్రింద కూర్చొని రాజకీయ లు చేస్తారని అనలేదా సిరిసిల్ల లో మార్కెండయ్యా ఊరేగింపు లోఅటు మార్కెండయ్య కండువా ఇటు %తీం% కండువా వేసుకొని సిరిసిల్ల చేనేత వ్యాపారులు తిరుగలేదా ఏ ఒక్క చేనేత కార్మికుడు ఐన బాగు పడ్డాడా వ్యాపారులు తప్ప అని అన్నారు,సిరిసిల్ల పద్మశాలి గురించి చులకనగా మాట్లాడితే సహించేదిలేదన్నారు.సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నాడని నువ్వు అనటం సబబెనా కేటీఆర్,ఒకరి గురించి చెప్పే ముందు నీ అయ్యా కేసీఆర్ హయాంలో సిద్దిపేట కలెక్టర్ నీ అయ్యా కాళ్ళు మొక్కింది మరిచిపోయినవా...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది సిరిసిల్ల కు కరువు వచ్చింది అంటున్నవ్ కదా సిరిసిల్ల వాగు లో చెక్ డ్యాం కట్టింది నీ హయాంలో మరిచాపోయావా,కేటీఆర్ అన్నారు.నీకు అనుకూలంగా ఉండాలని అక్రమ ఇసుక రవాణా జరిపింది మరిచిపోయావా అన్నారు.ముఖ్యం గా సిరిసిల్ల పద్మశాలి లను చాలా అవమాకారంగా మాట్లాడటం మానుకో ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనే ఎల్లప్ప. అన్నల్దాస్ భాను. గోరిట్యాల లక్ష్మీపతి. గాజుల నరేష్. దొంత దేవదాసు. మార్గం లక్ష్మణ్. సబ్బని వేణు. వంగరి దత్తు. అలవాల సత్యనారాయణ. పిట్టల దేవరాజు. వెంగళ లక్ష్మీనరసయ్య. బిట్ల రాఘవులు. అడ్డగట్ల శంకర్. తదితరులు పాల్గొన్నారు




## రాజీవ్ గాంధీ జయంతి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, నేతలు








**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 21:-** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజీవ్ చౌక్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 1986లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే ప్రయత్నం చేస్తూ జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించిన గొప్ప నాయకులన్నారు. దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారు. అలాగే సూపర్ కంప్యూటర్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన నాయకత్వం ఆయనదన్నారు. స్మరించు కుంటూ ఆయన బాటలో ప్రతిఒక్కరం నడుస్తూ ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహబూబ్ అలీ, చిరుమరి కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, గాయం ఉపేందర్ రెడ్డి,చిలుకూరు బాలు, గంధం రామకృష్ణ, జలందర్ రెడ్డి, షేక్ అజహర్, ఎండి.ఆరిఫ్, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## గారకుంట తండా వాసికి

### మెగా బ్లడ్ డోనర్ బాబాకు అరుదైన అవార్డు పద్మ చక్ర

### తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కార్యక్రమం




**గరిడేపల్లి-నవభూమి:** రవీంద్రభారతీలో జరిగిన కార్యక్రమంలో గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామానికి చెందిన గుగులోతు బాబా నాయక్ తండ్రి బాలుకు వల్లూరి ఫౌండేషన్ వారు సేవలను గుర్తించి 2025 సంవత్సరానికిగాను పద్మ చక్ర అవార్డు మాజీ మంత్రి బాబు మోహన్ శాసనమండలి స్పీకర్ మధుసూదనాచారి గొంగడి సునీత సమక్షంలో అవార్డును అందించారు. ఇప్పటివరకు 28 సార్లు బ్లడ్ డొనేషన్ చేసి వేయి మందికి పైగా బ్లడ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశారు పోలీసు వృత్తిలో. కొనసాగుతూ ఆపదలో ఉన్నవారికి ఆప్నా హస్తాన్ని అందిస్తూ పలువురి అభినందనలు పొందుతున్నారు మండలంలోని పలువురు పెద్దలు గ్రామంలోని బంధువులు స్నేహితులు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి సంరక్షించాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్

**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామపంచాయతీలో వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాం ప్రసాద్. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ వన మహోత్సవ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగానే గ్రామంలో అందరికీ ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేయించి నేడు పండుగ వాతావరణంతో రంగవల్లులతో పచ్చదనంతో గ్రామ ప్రజలందరి తో పెద్దలతో మమేకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల పంచాయతీ అధికారి ఇబ్రహీం , ఉపాధి హామీ అదనపు ప్రోగ్రాం అధికారి సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ వనజ, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత,సైదా ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, మాజీ సర్పంచ్ ఎడవల్లి చంద్రారెడ్డి మేకపోతుల వెంకటేశ్వర్లు ఎడవల్లి బాలసేదులు మాదారు అలుగుబెల్లి కృష్ణారెడ్డి చంద్రారెడ్డి కుక్కడపు శ్రీనివాస్గ్రామపంచాయతీ సిబ్బందులు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పిఆర్‌టియు-టీఎస్ ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 20, నవభూమి ప్రతినిధి:** పిఆర్‌టియు-టీఎస్ ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జెడ్‌పీహెచ్ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఇనుగుర్తి మండల విద్యాధికారి జంగా రూపారాణి మధ్యాహ్న భోజన సమయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయుడికి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను మళ్లీ అమలు చేయాలనే డిమాండ్ రాష్ట్రవ్యాప్తంగా బలంగా వ్యక్తమవుతోందన్నారు. ఈ డిమాండ్‌తో సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కులో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న మహాధర్నాలో ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఐదేళ్లు ఎమ్మెల్యే లేదా ఎంపీగా పని చేసిన వారికి పెన్షన్ లభిస్తే, 30 సంవత్సరాలు సేవలందించే ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎందుకు ఇవ్వరు? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాత పెన్షన్ విధానం అమలుపరచే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిపిఎస్ లేదు %-% యుపిఎస్ లేదు %-% కేవలం ఓపిఎస్ మాత్రమే అనే నినాదంతో మహాధర్నా కార్యక్రమం జరగనుంది. ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వీరన్న, జిల్లా కార్యదర్శి దేవేందర్, సభ్యులు అమ్మ యాకయ్య, కిషన్, సమ్మిరెడ్డి, నారాయణ, యాదగిరి, యాకయ్య, ఉపేందర్, అమీనా కౌసర్, వేంకటేశ్వరచారి, సారంగపాణి, రేవతి, వైడూర్యం తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులు పెట్టవద్దు

## సరిపడా యూరియా ఉందని ఫర్టిలైజర్ షాపు తెరవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(20):** వానాకాలం పంటకు సరిపడ యూరియాతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని వారు ఆందోళనకు పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం నెల్లుట్ల లింగాలఘనపూర్ మ%శీ%డలంలో ఆగ్రోస్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను రైతుల వారీగా యూరియా కొనుగోలువివరాలను పరిశీలించారు. ఎక్కువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాప్లను తెరవాలని రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫరవుతోందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమకొరత సృష్టించాలనిచూస్తే అధికధరలకు విక్రయించినవారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రతిఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్గా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లావ్యవసాయ అధికారిణి అంబికాసోని, సిబ్బంది పాల్గొన్నారు

# అనారోగ్య బాధితురాలికి ఆర్థిక చేయూత

## మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్





**కాటారం,ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గంట గూడెంకు చెందిన బౌతు సారమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురికావడంతో బుధవారం రోజున కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ సారమ్మ ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక చేయూత అందించిన తోట జనార్ధన్ కు బౌతు సారమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట జనార్ధన్ తో పాటు గంట శ్రావణ్, గంట బాపు,వేములవాడ రాజబాపు,కొండగోర్ల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కీతవారి గూడెం జిల్లా ఉన్నత పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంటు అందించిన దాత పిడమర్తి అంజి ప్రశాంతి

**గరిడేపల్లి నవభూమి:** కీతవారిగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలకు ఒక సంవత్సరం కాలం పాటు 25 వేల రూపాయలు ఇచ్చి పిల్లలుకు ఎలాంటి అని కరమైన రోగాలు రాకుండా మంచి ఆరోగ్యవంతులుగా ఉండటం కోసం మినరల్ వాటర్ ఇవ్వడం జరిగిందిలి. ఈ సందర్భంగా దాతలు పిడమర్తి అంజి ప్రశాంతి మాట్లాడుతూ పిల్లల మంచి ఆరోగ్యంగా ఉండి లికీతవారిగూడెం గ్రామ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి చదివి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు అదేవిధంగా 2024 - 20 25 సంవత్సరంలో పదో తరగతిలో గరిడేపల్లి మండల స్థాయిలో పాఠశాల విద్యార్థులకు మొదటి ర్యాంకు రావడం చాలా సంతోషకరమని ఆ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణ నర్సిరెడ్డి , అంబేద్కర్ మంగమ్మ మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎస్‌ను రద్దు చేసి ప్రభుత్వం ఇచ్చిన

# హామీని నిలబెట్టుకోవాలి

- పీఆర్టీయు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి
- పీఆర్టీయు చేపట్టే మహా ధర్నా కరపత్రం ఆవిష్కరణ






**కాటారం,ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** సెప్టెంబర్ 1,2004 తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రి బ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని సెప్టెంబర్ 1 న హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ రాష్ట్ర పీఆర్టీయు ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నా పోస్టర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా,30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి, ఉద్యోగ విరమణ అనంతరం ఎలాంటి అస్సూరెన్స్ లేకుండా ఉన్నటువంటి,షేర్ మార్కెట్ పెట్టుబడుల పై ఆధారపడిన,స్థిరమైన పెన్షన్ లేని లోప భూయిష్టమైన ఈ అసంబద్ధ మైన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనీ అలాగే గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు పరచాలని,పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదని,అది ఉద్యోగి హక్కని 1982 లోనే సుప్రీం కోర్టు పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు అని తెలిపిందని సూచించారు. ఈ పెన్షన్ విద్రోహ దినం %ావజూ% 1 న పీఆర్టీయు చేపట్టే మహాధర్నాలో ప్రతి సీపీఎస్ ఉపాధ్యాయుడు తమ బాధ్యతగా కచ్చితంగా పాల్గొని,మహాధర్నా ను విజయవంతం చేసి ప్రభుత్వానికి మన పోరాట స్ఫూర్తిని తెలియచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు కాటారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.రవీందర్, ఏ.తిరుపతి,సంఘ సీనియర్ నాయకులు ఎన్.సురేష్ రావు,టి.సంపత్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేతల,కార్యకర్తల

# ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్,మర్రి జనార్ధన్ రెడ్డి





**కల్వకుర్తి,ఆగస్టు 20,నవభూమిన్యూస్:-** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాయకులు కార్యకర్తలుఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్వకుర్తిమాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్,నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి,వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు.నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కె ఆర్ కె ఫంక్షన్ హాల్లో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడొద్దు మేమున్నామనిభరోసాఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంతమంది పోయిన ఏం కాదు మన పార్టీ బలంగా ఉంది రాబోయే కాలంలోమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో మనంఅధికారంలోకి వస్తాం,కార్యకర్తలు కానీ నాయకులు గాని ఎవరు ఇబ్బంది పడొద్దు అని ఈ సందర్భంగా తెలియజేశారు,ఏ ఇబ్బంది వచ్చినా ఏ కష్టం వచ్చినా మేము మీకు అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో మన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుస్తారు కలిసికట్టుగా అందరం కలిసి స్థానిక ఎలక్షన్లో మన అభ్యర్థులను గెలిపించుకుందాం అని పేర్కొన్నారు. ఎవరు అధైర్య పడొద్దు ధైర్యంగా ఉందామని ఈ సందర్భంగా తెలియజేశారు. సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మాజీ సర్పంచ్ యాతం శ్రీను మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్ కమలాకర్ రావు సలీం గజ్జ యాదయ్య జంగయ్య రమేష్ జగపతి తిరుపతయ్య శ్రీరాములు చండీశ్వర్ గౌడు బిక్షపతి రియాజు శేఖర్ రామస్వామి రామకృష్ణ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు అన్యాయం





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (నవభూమి ప్రతినిధి):** తాము నిర్మాణం ప్రారంభించిన ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి తరలించడం అన్యాయం అని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను ప్రజలకు దూరం చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కలెక్టర్ కార్యాలయాన్ని లక్డీకాపూల్ నుంచి కొంగరకలాన్ కు , ఆర్డీఓ కార్యాలయాన్ని గోషామహల్ నుండి ఇబ్రహీంపట్నంకు, ఆర్టీఏ కార్యాలయాన్ని హస్తినాపురం నుంచి మన్నెగూడకు తీసుకొచ్చి ప్రజలకు పాలన చేరువ చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు అద్భుతమైన భవనాలు నిర్మించామని చెప్పారు. తాము నిర్మాణం ప్రారంభించిన ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మాణ దశలోనే మూలనపడేశారని ఆందోళన వ్యక్తం చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే తమాషా చూస్తున్నారని ఎద్దేవ చేశారు. కొహెడను కూడా కాదని మంఖాలకు తరలించే చర్యలను చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు కలిగే ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రభుత్వం ఆటలాడుతున్నదని ధ్వజమెత్తారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పూర్తయితే



ఇబ్రహీంపట్నం పాత గ్రామానికి మహర్దశ వస్తుందని చెప్పారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి వివరించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ కి వివరించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వివరించారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే ప్రభుత్వ కుట్రలను భగ్నం చేస్తామని హెచ్చరించారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉన్నత ఉద్యోగ అవకాశాలు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (నవభూమి ప్రతినిధి):** సాంకేతిక నైపుణ్యంతోనే విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని విద్యార్థులకు వక్తలు సూచించారు. గురు నానక్ విద్యాసంస్థలలో 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల కోసం ఒరియెంటేషన్ కార్యక్రమం నూతన విద్యార్థులు, వారి తల్లి తండ్రుల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడంతోపాటు, సంస్థ యొక్క విలువలు, దృష్టికోణం, విద్యా సంస్కృతిని వారికి పరిచయం చేసింది. గురునానక్ విద్య సంస్థల వైస్ చైర్మన్, గురునానక్ యూనివర్సిటీ చాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ అధ్యక్షతన జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ సంస్థలో చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ కృతివాసన్ ఎస్, నోబుల్ 'క్యూ' కంపెనీ జనరల్ మేనేజర్ సురేష్ పెరుగు, ఆర్సీఐ డీఆర్డిఓ శాస్త్రవేత్త ఉన్ని కృష్ణన్ లు హాజరయ్యారు. వారి విస్తృత పరిశ్రమ అనుభవం ఆధారంగా వారు విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలని, నిరంతర విద్య, ఆవిష్కరణపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థుల కోసం ఇంటరాక్టివ్ సెషన్లు, సాంస్కృతిక ప్రదర్శనలు, క్యాంపస్ టూర్ ఏర్పాటు చేస్తూ విద్యార్థులు తమ విద్యా ప్రస్థానాన్ని ఉత్సాహంగా ప్రారంభించేందుకు అనుకూల వాతావరణం కల్పించడానికి నిర్వాహకులు చేసిన కృషిని తల్లి తండ్రులు ప్రశంసించారు. గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, గురు నానక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా హెచ్ఎస్ సైనీ, డా ఎస్ శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్ డా సంజీవ్ శ్రీవాస్తవ, డైరెక్టర్, జీఎన్ఐటి డా పి.ల పార్థసారధి, జాయింట్ డైరెక్టర్ డా కె వెంకట రావు, ప్రిన్సిపల్ డా రిషి సయాల్, అసోసియేట్ డైరెక్టర్డా ఎస్వి రంగనాయకులు, డీన్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. కేదార్నాథ్, డా. భాస్కర్, విజయలక్ష్మి, కోఆర్డినేటర్లు, వినయ్ చోప్రా, డైరెక్టర్ ప్లేస్‌మెంట్స్, హెడ్ కార్పొరేట్ రిలేషన్స్ కర్నల్ (రిటైర్డ్) జోయన్తా సర్కార్, జీఎం అడ్మిన్, ఇతర విభాగ అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.





# కాలువలకు నీరు విడుదల చేయాలని కలెక్టరుకు వినతి

## జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, శివరాజ్ యాదవ్



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(20):** జనగామ మండలలోని అన్ని గ్రామాలకు కెనాల్ కాల్వల ద్వారా నీరు విడుదల చేయాలని సంబంధిత అధికారులు స్పందించాలని రైతులపక్షాన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ను మర్యాదపూర్వకంగా నాయకులతో కలిసిమెమొరాండం ఇవ్వడం జరిగిందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు లింగాల.నర్సిరెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, నాయకులు పిడుగు రమేష్,రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# కల్వకుర్తిలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి



**కల్వకుర్తి,ఆగస్టు 20,నవభూమిన్యూస్:-** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్ మాజీ కౌన్సిలర్లు చిన్న రాంరెడ్డి ఎజాస్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ నాయకులు వర్కాల భాస్కర్ రెడ్డి ముత్యాలు పాండురంగారెడ్డి ఆంజనేయులు మాజీ సర్పంచ్ బాలరాజు జమ్ముల శ్రీకాంత్ సంతు యాదవ్ నాని యాదవ్ రేష్మ బేగం రెహానా బేగం దున్న సురేష్ సుభాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి: డీజె సౌండ్లకు అనుమతి లేదు: ఎస్సై కే.రాణి



**వీపనగండ్ల ఆగస్టు 21 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాల ఏర్పాటు కోసం పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని స్థానిక ఎస్సై కె.రాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ఈనెల 27వ తేదీన వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటు, మండపాల కోసం అనుమతి తీసుకోవాలని గణేష్ ఉత్సవాల కమిటీలకు సూచించారు. అలాగ్గే నిమజ్జనం రోజున డీజే సౌండ్ కు అనుమతి లేదని అన్నారు. వినాయక నిమజ్జనం రోజులలో నియమ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది చేకూర్చకుండా గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు.

# కుంటుబడిన గ్రామ పరిపాలన వ్యవస్థ



**చిన్నంబావి ఆగస్టు 20 నవభూమి:** చిన్నంబావి మండలం లోని చిన్నమారు గ్రామంలో గ్రామ పరిపాలన వ్యవస్థను పట్టించుకునే గ్రామ పంచాయతీ కార్యదర్శి లేక ఐదు నెలలు అవుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారు అయ్యవారిపల్లి పంచాయతీ సెక్రెటరీ శివరాజ్ ఇన్చార్జిగా నియమించిన ప్పటికీ ఇప్పటివరకు ఒక్కరోజు కూడా గ్రామాన్ని సందర్శించలేదు గ్రామంలో ఉన్న సమస్యల గురించి పట్టించుకోవడం లేదు గ్రామానికి రావడం లేదు కార్యదర్శి లేకపోవడం చేత పరిపాలన వ్యవస్థ అంతా కూడా అస్తవ్యస్తంగా ఉంది వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలో నిరంత నిల్వ ఉండి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరంతా ఇండ్ల ముందర నిల్వ ఉండి అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నది కాబట్టి పై అధికారులైనా సరే స్పందించి మా గ్రామంలో వర్షపు నీరు నిలువ ఉండకుండా నీరు బెయటికి వెళ్లిపోయే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు అదేవిధంగా గ్రామంలో నెలరోజుల నుంచి వీధిలైట్లు వెలగడం లేదు గ్రామంలో 300 స్తంభాలు ఉంటే రెండు లైట్లు ఒక ఐమాక్స్ లైట్ మాత్రమే వెలుగుతున్నది వర్షాకాలంలో తెలుగు పాముల బెడద ఎక్కువగా ఉంటుంది చివరికి బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు మండలంలో మా గ్రామాన్ని ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా చూస్తున్నారు అని ప్రజలు తమ బాధను వెలిబుచుతున్నారు ఎంపీడీవో రామస్వామిని వివరణ కోరితే పంచాయతీ సెక్రెటరీ నేను ఆ వూరికైతే పోను మీరేం చేసుకుంటారో చేసుకోండి అని నాకు అధికార పార్టీ నాయకుల సపోర్ట్ ఉంది అని అంటున్నారు అని చెబుతున్నారు మాకు ఏ విధంగానైనా సరే రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ కేటాయించి మా గ్రామ శుభ్రంగా ఉండే విధంగా చూడాలని కోరుతున్నా ప్రజలు



# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కాటారం,ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.కేక్ కట్టింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదృష్టి నాయకుడు అని,ఆయన కాలంలోనే కంప్యూటర్,ఐటీ,టెలికాం విప్లవం ప్రారంభమై,నేటి భారతదేశం ప్రపంచంలో టెక్నాలజీ శక్తిగా ఎదగడానికి బాటలు వేశారు అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి,సమాజ నిర్మాణంలోకి తీసుకువచ్చిన అత్యంత యువ ప్రధానమంత్రి, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలపరచి,గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలపరిచిన నాయకుడు అని,దేశ ఏకత్వం,అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించిన మహానేత రాజీవ్ గాంధీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,అయిత శకుంతల,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వోన్న వంశవర్ధన్ రావు,కామిడి వెంకట్ రెడ్డి,ఆత్మకూరి కుమార్ యాదవ్,కాటారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుల మొగిలి,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీమల రాజు,దేవేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రఘురామ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు కల్వరాల గ్రామంలో బ్యాంక్ ఏర్పాటు

### పలు అంశాలు అడిగి తెలుసుకున్న బ్యాంక్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల ఆగస్టు 21 నవభూమి:** వీపనగండ్ల మండల కాల్వరాల గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ డి. శివకుమార్, అడిషనల్, డి ఎం,యం.సాయికుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామని సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య మాట్లాడుతూ,,, మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో గ్రామంలో అత్యధిక జనాభా ఉండడంతో బ్యాంక్ ఏర్పాటు కోసం మంత్రి ఆదేశాల మేరకు లీడ్ బ్యాంకు జిల్లా అధికారులు గ్రామాన్ని సందర్శించి పలు సూచనలు అడిగి తెలుసుకున్నారని అన్నారు. మంత్రి జూపల్లి చొరవతో అతి తొందర్లోనే బ్యాంక్ ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూస్తారని ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, రాముడు, రామచంద్రయ్య, మధుగాని రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు కుర్చీలు అందజేత



**మహాముత్తారం ఆగస్టు20 నవభూమి:** మహాముత్తారం మండలం యామనపల్లి మూడవ అంగన్వాడి సెంటర్ పిల్లలకు సామాజిక సేవ యూత్ సభ్యులు ఉచితంగా కుర్చీలు అందజేశారు. గత పది సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్ అద్దె భవనంలో కొనసాగటం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు బాధను వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో స్పందించి యూత్ సభ్యులు పిల్లలు చక్కగా కూర్చొని చదువుకునేందుకు కుర్చీలు అందజేసినట్లు అంగన్వాడీ టీచర్ జాడి రాజేశ్వరి తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవ యూత్ సభ్యులు రత్నం లక్ష్మణస్వామి, జనగాం రాజారాం, జాడి తరుణ్, రత్నం రఘు, రత్నం సిద్ధార్థ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలను పూర్తి చేసి వైద్యాన్ని ప్రజలకు అందించాలి

### సమస్యల అధ్యయనంలో సిపిఎం జిల్లా నేతలు

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 21:-** సిపిఎం ఆధ్వర్యంలోప్రజా సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ళ, తక్కెళ్ళపాడు గ్రామంలో అసంపూర్ణంగా ఉన్నటువంటి మినీ పీహెచ్సీ క్లస్టర్ సెంటర్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లను పరిశీలించడం జరిగింది. మండలంలో 13 మినీ పీహెచ్సిలు ఉండగా వాటి భవనాలు కొన్ని ప్రారంబానికి నోచుకోకుండా ఉండగా మిగతావి పూర్తికాకుండా%శ్రీ% అసంపూర్తిగా ఉన్నది వెంటనే అధికారులు వాటిని పరిశీలించి తక్షణమే భవనాలు పూర్తి చేస్తే ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తీసుకురావాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. వైద్యం ఎంతో ఖరీదైనదిగా మారుతున్న నేటి పరిస్థితులలో ప్రభుత్వము వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా వారికి కచ్చితంగా అన్ని రకాల వైద్యం అందించడం కోసం కృషి చేయాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి రవి నాయక్,జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల కమిటీ సభ్యులు చౌగాని వెంకన్న, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## కరెంటుతో ఆటలొద్దు గజిబిజిగా ఉన్న కేబుల్స్ సరి చేసుకోండి

**మహాముత్తారం ఆగస్టు20 నవభూమి:** మహాముత్తారం మండలంలో కేబుల్ టీవీ మరియు ఇంటర్నెట్ ఆపరేటర్లు గజిబిజిగా ఉన్న కేబుల్స్ ను సరిచేసుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి తెలియజేశారు. కరెంటు షాక్ తో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మండల పరిధిలో ఎవరు కూడా సరిచేసుకోవటం లేదన్నారు. ఇటీవల హైదరాబాద్ శోభయాత్రలో కేబుల్ వైర్లో కరెంట్ పాస్ అయి షార్ట్ సర్క్యూట్ తో ఐదుగురు మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. కావున ముందు జరగబోయే వినాయక చవితి మరియు దేవి నవరాత్రుల పండగలను దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని కేబుల్స్ సరి చేసుకోవాలని అన్నారు. లేని యెడల గజిబిజిగా ఉన్న కేబుల్స్ అన్ని కట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## విజ్ఞాన బండాగారం.. ఉనికికే ప్రమాదం






**కల్వకుర్తి,జూన్ 13,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి లో జ్ఞాన భాండాగారంగా విరాజిల్లిన గ్రంథాలయం ప్రస్తుతం పట్టించుకునే వారు లేక శిధిలావస్థకు చేరుకుంది.విజ్ఞాన భాండాగారాలుగా గ్రంథాలయాలు ఎంతో ప్రసిద్ధి. అంతేగాక వాటిని ఆధునిక దేవాలయాలుగా మిక్కిలి కొనియాడతాం. లైబ్రరీ పదం వింటేనే ప్రపంచంలోనే మేధావులు గుర్తొస్తారు. సామాన్యులు సైతం పోటీ పరీక్షల అభ్యర్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో, మానవ సమాజంలో సమూల మార్పులకు పూల బాటలు వేస్తాయి. అంతటి ప్రాముఖ్యత గల ప్రభుత్వ గ్రంథాలయం శిథిలావస్థకు చేరింది. ఎండకు ఎండి,వానలో తడిసి కూలే స్థితికి చేరుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. విలువైన పుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి. కోట్లు వెచ్చించినా తిరిగిరాని జ్ఞాన సంపద కళ్ళముందే పాడవుతోంది. ఇందుకు ప్రత్యేక నిదర్శనంగాకల్వకుర్తి గ్రంథాలయ దుస్థితే అద్దం పడుతోంది.పదిమందికి విజ్ఞానాన్ని అందించేందుకు గతంలో మండలానికో గ్రంథాలయాన్ని నిర్మించారు. తర్వాత వాటి బాగోగులు పట్టించుకోకపోవడంతో అవి నేడు ప్రాణాలు తీసేలా తయారయ్యాయి.మండల కేంద్రమైన కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఎప్పుడు కూలుతుందోనన్న స్థితిలో ఉంది. పెచ్చులు ఊడిపోయి నెర్రలు వారిన గోడలు స్లాబ్ పెచ్చులు వుడి సీకులు కనిపిస్తున్నాయి.కిటికీలు కూడా సరిగ్గా లేని దుస్థితిలో గ్రంథాలయం కనిపిస్తుంది. పేద మధ్య తరగతి నిరుద్యోగులు స్టడీ హాళ్ళకి సరిపడా డబ్బులు లేక గ్రంథాలయాన్ని ఆసరాగా చేసుకుని చదువుకునేవారు ఎందరో ఉన్నారు.అయితే నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు.కొంతమంది రావడం మానేశారు. అధికారులు పలుమార్లు శిథిల భవనాన్ని చూసి వెళుతున్నారే తప్ప కనీసం భవనానికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించడం లేదు.ఇక పాలకులైతే మనకెందుకులే అన్నట్లుగా ఉన్నారు. పాఠకులు,ప్రజలు,నాయకులు బహిరంగంగానే విమర్శించారు విద్యావేత్తలు అని చెప్పుకునే స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రంథాలయాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరమని పాఠకులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి కొత్త గ్రంథాలయ భవనం నిర్మాణం లేదా మరమ్మతులైన చేపట్టాలని గ్రంథాలయ పాఠకులు కోరుకుంటున్నారు.

## బ్లడ్ గ్రూప్ నిర్ధారణ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 21:-** మిర్యాలగూడ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. బ్లడ్ గ్రూప్ పరీక్షల నిర్ధారణ ముఖ్య అవసరాన్ని గురించి కళాశాల ఎన్సిసి. సీటిఓ డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ ఎన్సిసి విద్యార్థులు అనేక సేవా, జాతీయ కార్యక్రమాల్లోను పాల్గొంటారు. రక్తం అవసరమైన వారికి దానం చేయడానికి, తమకే అవసరం పడినపుడు స్వీకరించడానికి ప్రతి క్యాడెట్ తప్పనిసరిగా తమ రక్త పరీక్ష నిర్ధారణ చేసుకోవలసి ఉంటుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భీమార్జునరెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సేవా గుణాన్ని కొనియాడారు. ఎన్సిసి విద్యార్థులు సమాజంలో సేవా భావాన్ని కలిగి ఉన్నట్లయితే ఉన్నత సమాజాన్ని నిర్మించడం సులభం అవుతుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ కళాశాలలో బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించడానికి కృషిచేసిన కళాశాల ఉద్యోగి శేఖర్ రెడ్డిని కళాశాల సిబ్బంది అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ బిఎం.నాయుడు కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు ఏ అవసరంలోనైనా తమ సంస్థ స్వచ్ఛందంగా సేవ అందిస్తుందని, బస్ పాసులు లేని విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యాన్ని అందిస్తామని అని విద్యార్థులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ కార్యదర్శి కూటాల రాంబాబు, ఎనిగండ్ల లింగయ్య ,పందిరి వేణు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**నేరేడుచర్ల ఆగస్టు20 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల మండల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం నేరేడుచర్ల కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలు మానేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మధ్య సొసైటీ చైర్మన్ యామిని వీరయ్య నాయకులు చింతమల్ల సైదులు ఆకారపు వెంకటేశ్వర్లు కొనతం రాంరెడ్డి రాచకొండ అజయ్ రేపల్లిసత్యనారాయణ నక్క రమాదేవి కత్తిశ్రీనివాస్ రెడ్డి మచ్చ గోపాల్ కొప్పుల శ్రీను నాగు గోపాల్ రెడ్డి సైదులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## అంతరాష్ట్ర గ్యాంగ్ రేప్ కేసు నిందితుడి అరెస్ట్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (నవభూమి ప్రతినిధి):** గ్యాంగ్ రేప్ కేసులో పెరోల్ పై బయటికి వచ్చి 11 ఏళ్లుగా పోలీసుల కన్నుగప్పి తిరుగుతున్న నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. గత 2006 లో గుజరాత్ రాష్ట్రంలో బచ్చావ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాంగ్ రేప్ లో నిందితుడుగా ఉన్న సికిందర్ రహమతుల్లా 2014 వరకు జైలు శిక్ష అనుభవించాడు. 2014 లో పెరోల్ పై బయటికి వచ్చి పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. దాదాపు 11 సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడి జాడ తెలుసుకొని గుజరాత్ పోలీసులు రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పోలీస్ స్టేషన్ సిఐ మధుకు నిందితుడి గురించి వివరాలు తెలిపారు. సంబంధిత ఆధారాలతో సీఐ మధు తన సిబ్బందితో కలిసి కేవలం 10 నిమిషాలలో నిందితుడు ఆచూకీ తెలుసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకొని గుజరాత్ పోలీసులకు అప్పగించారు. దీంతో మంచాల మంచాల సీఐ మధు పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సికిందర్ రహమతుల్లా మంచాల మండలం లింగంపల్లి గేటు వద్ద ఉన్న గుడ్ల కోళ్ల ఫారం సమీపంలో గత కొన్ని రోజులుగా పనులు చేస్తున్నాడు. గుజరాత్ పోలీసులు ఇచ్చిన ఆధారులతో స్థలాన్ని గమనించి నిందితున్ని తొందరగా పట్టుకోవడం జరిగిందని చెప్పారు. గుజరాత్ పోలీసులు మాట్లాడుతూ సుమారు 11 సంవత్సరాల నుండి దొరకని నిందితుడిని 10 నిమిషాలలో పట్టుకోవడం ఆశ్చర్యాన్ని గురి చేసిందని మంచాల పోలీస్ సిబ్బంది పనిని ప్రత్యేకంగా సీఐ మధు ను అభినందించారు.

## డిజె నిర్వాహకులకు కౌన్సిలింగ్



**రామకృష్ణాపూర్-నవభూమి:** వినాయక నవరాత్రులు ముగిసేవరకు డిజె లకు అనుమతి లేదని పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపారు. బుధవారం పట్టణ డిజె నిర్వాహకులకు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలుపుతూ వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని వినాయకుడి ప్రతిస్టాపణ చేసిన రోజు నుండి నిమజ్జనం పూర్తి అయ్యేవరకు భక్తులందరు శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని సూచించారు.ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమించి డిజె సౌండ్ పెట్టినట్లయితే వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వీధి దీపాల కొరకు వినతి పత్రం



**మహాముత్తారం ఆగస్టు20 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని రెండవ వార్డు మరియు మూడో వార్డు పరిధిలో వీధి దీపాలు రావటం లేదని స్థానిక యూత్ సభ్యులు మహాముత్తారం విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాధారపు వాడకు సంబంధించి డీటీఆర్ ఉందని వీధిదీపాల యొక్క కనెక్షన్ కూడా అదేనని వెంటనే డిటిఆర్ కి కనెక్షన్ ఇచ్చి కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు వినతి పత్రంలో కోరారు. ప్రతి కరెంటు పోల్ దగ్గర వైర్లు డ్యామేజ్ అయ్యాయని వైరింగ్ కూడా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధారావు క్రాంతి, తొగరి మహారాజ్, బోడ సాగర్, సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలు లేక ఇండ్లలోకి వరద నీరు

**మహాముత్తారం ఆగస్టు20 నవభూమి:** మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో భారీ వర్షాలకు ఇండ్లలోకి వరద చేరుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేక రోడ్డుమీద పారే వరదంత ఇండ్ల లోపలికి వస్తుందని స్థానిక గ్రామస్తుడు ముదురుకోళ్ల రవి ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువల నిర్మాణం చేసేలోగా ప్రభుత్వ అధికారులు వరద నీరు ఇండ్ల లోకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



## మిర్యాలగూడ పట్టణ విద్యార్థిని కడారి అనుకరణకు గవర్నర్ వర్మచే డాక్టరేట్ ప్రదానం




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 21:-** మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ వాడకు చెందిన కడారి అనుకరణకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగం నుండి డాక్టరేట్ పట్టా లభించింది. ఇటీవల జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్స్ లర్ కుమార్ ఆమెకు డాక్టర్ అఫ్ ఫిలోసఫీ (పిహెచ్డి) పట్టా అందజేశారు. విద్యా విభాగంలో మ్యాథమెటికల్ ఆటిట్యూడ్ అండ్ ప్రాబ్లం సాల్వింగ్ ఎబిలిటీ ఎమాంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ప్రొఫెసర్ సునీత పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేశారు. డాక్టరేట్ పొందిన కడారి అనుకరణను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

## ఎస్జిఎఫ్ఐ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల స్థాయి క్రీడలు

**నేరేడుచర్ల ఆగస్టు20 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా ఎస్జిఎఫ్ఐ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలస్థాయి క్రీడల సెలక్షన్స్ ఆగస్టు 22, 23న పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు నిర్వహించబడును అండర్ 14,అండర్ 17 బాలికలకు 22న మరియు అండర్ 14 అండర్ 17 బాలురకు 23 న క్రీడలు కబడ్డీ,వాలీబాల్ కోకో ల నందు పోటీలు నిర్వహించి సెలక్షన్స్ చేయుదురు అండర్ 14 కు 01.01 2012 తర్వాత జన్మించిన వారు అర్హులు, అండర్ 17 కు 01.01 2009 తర్వాత జన్మించిన వారు అర్హులు ఇట్టి క్రీడలు ఎంఈఓ పి.సత్యనారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహకారంతో పాఠశాలల పీడీలు ఏసు పాదం అశోక్ శ్రీనివాస్ మరియు పీఈటీలు నిర్వహించెదరనీ ఎస్జిఎఫ్ నేరేడుచర్ల కార్యదర్శి పి.డి ఎం.యాదగిరి తెలియజేశారు

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగి బుర్రి వెంకట్‌కు సన్మానం



**నేరేడుచర్ల ఆగస్టు20 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న బుర్రి వెంకన్న గారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కావడం పట్ల లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం క్లబ్ ఉపాధ్యక్షులు కీత కనకయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జోన్ చైర్మన్ బట్టు మధు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ %-% ఉద్యోగిగా అవార్డు అందుకోవడం అనేది ఒక గౌరవం మాత్రమే కాకుండా బాధ్యతను మరింత పెంచుతుంది. జిల్లాలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కావడం ఎంతో గర్వకారణం, వారిని లయన్స్ క్లబ్ తరఫున సన్మానించడం ఆనందకరమైన విషయం అని తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, సభ్యులు కందిబండ శ్రీనివాసరావు, లాయర్ విశ్వనాథం, శ్రీనివాసరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటీశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక ప్రజావాణిలో 20 ఫిర్యాదులు

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 21:-** ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. బుధవారం ఎమ్మెల్యే సూచన ప్రకారంస్థానిక సబ్ కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. ప్రత్యేక ప్రజావాణిలో సుమారు 20ఫిర్యాదులు అందగా వాటిలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల తహసీల్దార్లకు ఒకొక్క, ఐసిడిఎస్ పిఓ, మండల వ్యవసాయ అధికారి, విద్యుత్ డివిజనల్ ఇంజనీర్, ఎంపిడిఓ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఎఇకి ఒకొక్క ఫిర్యాదు ఇచ్చారు. ఫిర్యాదులను ఎమ్మెల్యేతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ స్వీకరించారు. %శ్రీ%దేవుడు అనుగ్రహించిన పూజారి కనికరించినట్లు భీమవరం సూర్యాపేట రోడ్డు పరిస్థితి ఉందని మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశురాములు ఫిర్యాదు చేశారు. భీమారం సూర్యాపేట రోడ్డుకు నిధులు మంజూరై 10 సంవత్సరాలైనా ఇంతవరకు రోడ్డు అసంపూర్తిగా ఉందని తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పూర్తి చేసేలా చూడాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ నిరంతరం వాహనాలు తిరిగి మార్గాన్ని అధికారులు, గత పాలకులు పట్టించుకునే పాపాన పోవట్లేదని రోడ్డు అసంపూర్తిగా ఉన్న కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆక్సిడెంట్లకు దారితీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజావాణిలో తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ రాఘవరావు ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, డి. జితేందర్ రెడ్డి, ఎం.రమేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, మునిసిపల్ మేనేజర్ జి. జ్ఞానేశ్వరి, ఇంచార్జి ఎడిఏ డి. సైదానాయక్ లు పాల్గొన్నారు.

